# విశాఖపట్నం మావూరు




ఈ మదరాసు నగరంలో ార్చొని విశాఖ పట్నం గురించి రాస్తున్నా . నాలో జ్ఞాపకాలకి నా చైతన్యాన్ని తలగా కగిలించి మనో వేగంతో విశాఖ నగరంలోకి ుదిలేను.

ఈనాడు నా మనోనేత్రంతో ా వూరిని చూసిందికి కోటనుంచి (మ హరాణీ) పేటదాక లైటు హౌసునుంచి తీ పురాళ్ళ దాకా చంక్రమిస్తే చాలు.

ఇది ఒక అంతర్జాతీయ నగరం సైనిక కేంద్రం. పారిశ్రామిక క్షేత్రం. ావూరు ఆర్థికంగా మార్పు చెందింది. ని ద్యోగం చాలా వరకూ సాల్వ్ అయిం . ఈ ఇద్దర్నీ ప్రశ్నిద్దాం. తమ్ముడూ నువ్వు ఎక్కడ పనిచేస్తున్నావు. షిప్ బిల్డింగ్ యార్డులో అన్నా, నువ్వు? సైనిక హస్యం. ఇవాళ అందరి జేబుల్లో ఉ ్యోగాల్ని చూస్తున్నా. ప్రతి వీధిలోనూ ి దాని కడుపు చల్లగా పచారు చేస్తున్నది. ఖ ాంతర నానా జాతులు భుజం భుజం కే పుకొని నగరంలో షికారు పోతున్నాయి. కొన్ని గల్లీలు యిన్ ఫ్లేషన్ నదికి డెల్టాలు సోల్జరీ వాళ్ళ డబ్బు ఇక్కడే గడ్డకడ తుంది. అందరూ ఆర్జనాపరులే. రిక్షావాడికి రోజుకి కనీస ఆదాయం మూడు రూపా యలు. కవికీ మూడు రూపాయలు ఖర్చు. బీచిలో ప్రతి యిసుక రేణువూ ఏదో ఒక ణెంలా కనబడుతుంది. జాలరి వాడు సము దంలో వల వేసేది రూపాయల కోసం. కాఫీ కషాయంలో కాణీల బుడగలు. కర ్నోట్ల పుస్తకాల లైబ్రరీలు. డబ్బు ఒ క్కల దిగలారా పారుతోంది. వాళ్లు దాచుక కుండా నగరంలో ప్రతీ యిల్లు పనిచేస ్పట్లు కనబడుతున్నది.

వీధి ్రాపిరి పిలుస్తూంటే రాజకీయ నినాదాల వినబడతాయి. ఆర్థికంగా బాగు పడ్డనగరం తక్కిన విషయాల్లో పురోగ మించడం ో ఆశ్చర్యం లేదు. మత సామరసా నికి మావూరిది అగ్రతాంబూలం. ఒకే కొం డమీద మూడు మతాల గుళ్లు ఉన్నాయి ఏరాడ కొండ సర్వకాల సర్వావస్థ లందూ స ూజా చేస్తున్నది. చర్చి గంటలు అదేపనిగా ాగుతూ ఉంటాయి. పూర్వం బతికి బా ్న రోజుల్లో (ఇది సనాతనుల ఫ్రేజు ) శ్రీరామనవమి, పీర్ల పండుగ మొ॥ స బరాల్లో మతాలని అవతలుంచి ప్రతి కు ాడూ పాల్గొంటాడు. హిందూ సంసారుల గుర్రాలకి కాళ్లు కడిగి పీర్లని యుద్ధానికి పంపేరు.

చీకటి పడుతున్నదా? ఫరవా లేదు. ఊరు ఇప్ప డే తన నిజమైన రంగుల్లో బైట పడుతూం . ఇవి మేఘాలు కావు. విశాఖ పట్నమే ఒక సంసారి ఇల్లు అయితే వీధి గోడ మీద నూనెవాడి బాకీ మరకలు గాని ఇవి మేఘా లు కావు. లైటు హౌస్ నుంచి తీర్థపు రా ్ ధాకా రకరకాల పాటలు, ఇవి ఇంగ్లీషు ట్యూన్సు, యివి హిందుస్థానీ బాణీలు, ఇ తత్వాలు, ఇప్పటికీ ఎప్పటికీ నా గుండె ్లో గాయాలు చేసిన ప్రదేశం విశాఖపట్న ంలో గూడా గోతులు చాలా మంది వి ్యార్థులకి తెలుసు. యివి A.N.N. మెడికలు కాలేజీలకి చెంగల్రావు పేటమీదు వెళితే ఎగుడుకి యిరుప్రక్కలా ఉండే యి ంలు. అయితే ఎంత మంది విద్యార్థుల వీటిని చూసి నిజంగా బాధపడుతున్నారు. ఈ గోతుల్లో జీవితం చెంగల్రావు పేట చేంతాడుతో ఉరిపోసుకుని చెట్ల మీంచి వేళ్లాడుతూ ఉంటుంది. గానీ ఎవరు చూస్తారు దీన్ని.

ఈ బ్లాకవుటు డూముల్లోంచి వచ్చే వెలుతురు. ఈవినబడీ వినబడని పరాయి పాటలు ఈ మూయబడ్డ దుకాణాల్లో ఎలుకల చప్పుడు ఈ సురక్షితమైన కోట ఈ నగరం అంతా కలలాగ కనబడుతుంది. ఇంకా మరికొన్ని పదాలు కూడా కలుపవచ్చు. ఈ అయిపోయిన పరాసలు, పడుక్కొన్న పండుగలు ముట్లుడిగిన ముసలి సంఘం....

ఆర్థిక విప్లవం వచ్చిన మావూర్లో, సంఘజీవితం మారింది. ఈ మార్పుని ఎంత మంది గుర్తించేరో తెలీదు. గాని పెద్దలంతా వీటిని పోయే కాలపు బుద్ధిగా ఎంచవచ్చుగాని వీటి అస్తిత్వాన్ని త్రోసి పారీలేరుగా.

డాబా తోటకూర బీరకాయా తిని ఊళ్లో ఈసారి పడి ప్రతి సందూ ప్రతి యిరుకూ వెదుకుదాం ఏమైనా సరి కొత్తగా కనబడే జీవితం దొరుకుతుందేమో. వాన రానీ ఏనుగుతొండాల్తో కురవనీ, ఇప్పుడు తెలుస్తుంది చాలా వరకు ఇళ్లు ప్రవాహల్లో ఉంటాయి అని.

పెరిగిపోయిన ధరలు కొంతవర్కు సాఫీ జీవితాన్ని అడ్డినా దుకాణాల్లో దినుసులు కడుపుల్లో అరుగుతూ ఉన్నాయి. పురజనుల కోర్కెపై సినీమాలు సాగుతూ ఉన్నాయి. కనీసపు విద్య అందరికి లభిస్తున్నాదా? విద్యార్థులు ఏం చేస్తున్నారు ?

యువకులూ కార్మికులు పనిచేస్తున్నారు.

(A.R.P-ward) ఎన్నో శాఖల యుద్ధ వృక్షం ఈ తరుశాఖల వాకిలిపై చైత్య వృక్షపు వెన్నెల కళ్ళాపు జల్లి ఆదర్శాల నిగ్గు ముగ్గు పెట్టే ఎవరిలా రాంభజన చేస్తున్నారు? భవిష్యత్తులో ఈ నగరం గొప్పది కదా?

శ్రీరంగం నారాయణబాబు విశాఖ పట్నం అని ఒక పద్యం రాస్తూ కొలంబస్ ఏనా కనుక్కోలేని అభిమను డేనా ప్రవేశించలేని దోసెడంత సందుల్లో గోదావరంత కుళ్లు కాల్వలు అన్నాడు. యింకా, తప్పుకో తప్పుకో దారిలేకపోయినా కారుకుట్టేస్తుంది. తాగిందికి నీళ్ల లేకపోయినా డయాబిటిస్‌కి లోటు లేదు. జోడు లేక పోగూడదు. నీగ్రోస్త్రీ బుగ్గల్లాంటి నిగనిగలాడే తారురోడ్లు. పిలవకుండా పలికే ముండలకి పిలిస్తే పలికే జబ్బులు. ఒప్పుకొన్నా ఏ ఊరుకివి లేవు.

నేను యింకా మరేమేనా రాయి బోతున్నాననీ? మీరనుకోవచ్చు. ఏమీ రాయను. వివరాలు కావాలస్తే విశాఖపట్నం జిల్లా భూగోళం తెప్పించుకొని చూడండి. నగరంలో చూడవలసిన విషయాలు అన్నీ వివరంగా రాస్తారు.

మావూరి నుంచి ముఖ్యమైన ఎగుమతులు మాంగనీసు, కరక్కాయలు, తరవాత ఏవేవో మర్చిపోయేను.

మావూరు దంతపు పరిశ్రమలకు ప్రసిద్ధి ఇది వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో ఒక ఊళ్లో తెలుసుకున్నాను.

'కన్యాశుల్కం'లో బైరాగి మావూళ్లో తీర్థపురాళ్ళ దేవున నాలుగు నిలువుల లోతున ధర్మరాజు వారు ప్రతిష్టించిన కంచు దేవాలయం ఉందన్నాడు. మావూరు పురాతనమైన నగరం. సీతమ్మ ధార దగ్గర సీతా అమ్మవారు స్నానం చేశారట.

మా వూళ్లో గొప్ప ఆసుపత్రి ఉంది. రుక్మిణీ నాథ శాస్త్రి ఇందులోనే పాటలు రాశాడు.

అబ్బే విశాఖపట్నం గురించి రాయలేను. అంతా ఒక కలలాగ ఉంది. ఆద్యంతాలు దొరక్కుండా ఉన్నాయి. ఏదో ఆలా పించేను. మీకు కావలసిన విషయాలు దొరికితే పిడికిళ్లతో తీసుకొని ఆనందించండి. లేదా పేజీ తిప్పండి.

ఏమైనా విశాఖపట్నం మావూరు. చాలాగొప్పవూరు.

(వినోదిని - జూలై, 1944)

